APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 11- 07- 2025 | సంపుటి : 15 | సంచిక : 331 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ఒకే సినిమాగా బాహుబలి విడుదల 2 లో..



నోయిడా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం 2 లో..

# గులాబీ సంస్థాగతం ఊసేది?



- డిజిటల్ సభ్యత్వాలని ప్రకటన?
- మేనెల మొదటి వారంలోనే ఆరంభం అంటూ ఆర్భాటం?
- ఇప్పటికి రెండు నెలలు దాటుతున్నా కానరాని పురోగతి?
- గ్రామశాఖ నుంచి రాష్ట్ర కమిటీ దాక కార్యవర్గాలు ఖాళీ!
- ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యం?
- పార్టీ నిర్మాణంపై దృష్టి సారించక పోవడంతో చర్చనీయాంశం?

**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :** బీఆర్ఎస్ పార్టీలో సంస్థాగత ఎన్నికల నిర్వహణ ఎప్పుడు చేపడుతారన్న అంశంపై గులాబీ కార్యకర్తలు అంతర్గతంగా చర్చలు జరుపుకొంటున్న నేపథ్యం. మరో వైపు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ఎన్నికల సందడి కొనసాగుతున్నది. పీసీసీ కమిటీలను పూర్తి చేసుకున్న ఆ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, గ్రామస్థాయి కమిటీల ఏర్పాటులో నిమగ్నమైంది. ఇందుకోసం ఇప్పటికే ఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌చార్జ్‌లను సైతం నియమించింది. అటు బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో బూత్, గ్రామ, మండల, జిల్లా కమిటీల ఎన్నికతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎంపిక కూడా పూర్తి చేసుకుంది. ఈ నెలలో పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు కమలనాథులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బీజేపీల సంస్థాగత ఎన్నిక ప్రక్రియ తుది దశకు చేరుకోగా బీఆర్ఎస్‌లో మాత్రం సంస్థాగతఎన్నికల ఊసు వినబడకపోవడం రాజకీయ విశ్లేషకులను సైతం అశ్చర్యపరుస్తున్నది. ప్రాంతీయ పార్టీ అందునా కుటుంబ ఆధిపత్యంలోని పార్టీగా ఉన్న బీఆర్ఎస్‌లో సంస్థాగత ఎన్నికల వ్యవహారంపై ప్రశ్నించడం కాదు సరి కదా! కనీసం ప్రస్తావన చేసే సాహసానికీ ఎవరూ పూనుకోని నేపథ్యంలో కేసీఆర్ కుటుంబం ఏక నాయకత్వమే చెల్లుబాటు అవుతున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సంస్థాగత నిర్మాణం లేకుండా పార్టీని ఎంతకాలం నడిపిస్తారన్న ప్రశ్న క్యాడర్ నుంచి కూడా వినిపిస్తున్నది. రాష్ట్రంలో అధికారం కోల్పోయి ఏడాదిన్నర గడిచినా పార్లమెంటు ఎన్నికల్లో ఒక్కటి కూడా గెలుచుకోకపోయినా ఇంకా పార్టీ నిర్మాణంపై అధినాయకత్వం దృష్టి సారించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**మే నెల మొదటివారంలోనే...**

గత ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆ సభకు జనసమీకరణ సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేశారు. క్యాడర్‌లో జోష్ నింపేందుకు ప్రయత్నించిన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రజతోత్సవ సభ ముగిశాక మే మ్మొదటి వారం నుంచి సభ్యత్వం నమోదు చేపడుతామని

మిగతా 2వ పేజీలో..



# 42శాతం బిసి రిజర్వేషన్ల అమలు

- అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్
- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని

మిగతా 2వ పేజీలో..



# అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

- ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
- మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా.వి.నరసింహాచార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి

మిగతా 2వ పేజీలో..



# రెండేళ్లలో బుల్లెట్ రైలు!

- రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం
- 2027 నాటికి దేశంలో ప్రారంభం
- వచ్చే ఐదేళ్లలో పట్టాలెక్కనున్న వెయ్యి కొత్త రైళ్లు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

2 లో..

**న్యూఢిల్లీ :** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం వెల్లడించారు.



# ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ కంపనలు

- హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4గా ఉన్నట్లు గుర్తింపు

2 లో..

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది.



# పురోగతిలో అమెరికాతో వాణిజ్య చర్చలు

- వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్

2 లో..

**న్యూఢిల్లీ :** అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్నాయని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గురువారం తెలిపారు. భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధానకర్తగా ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపారు. త్వరలోనే ఒక కొలిక్కి అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

# వేగంగా ముందుకు ఏపీలో పి4 లక్ష్యాలు

- అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష
- 18న అమరావతిలో ప్రముఖులతో డిన్నర్ మీటింగ్



**అమరావతి- నీలగిరివార్త :** పీ4 లక్ష్యాలను వివరించడం ద్వారా మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు సిద్దంగాఉన్న అనేక వర్గాల వారిని ఒక తాటిపైకి తీసుకు వచ్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఆ క్రమంలో జులై 18వ తేదీన అమరావతిలో వీరిని డిన్నర్‌కు ఆహ్వానించాలని ఆలోచిస్తున్నారు. గురువారం రాజధాని అమరావతిలోని

మిగతా 2వ పేజీలో..



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

- పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్

మిగతా 2వ పేజీలో..

# సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్

**సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు**



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్‌రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్‌రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్‌రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్‌రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలక విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు

మిగతా 2వ పేజీలో..

# ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన**



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటినుంచో కమ్యూనిస్టు భావజాలానికి

మిగతా 2వ పేజీలో..

# భద్రాద్రి అభివృద్ధికి చర్యలేవీ

**దృష్టి సారించని మంత్రి తుమ్మల**



**భద్రాద్రి- నీలగిరివార్త :** యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పనపై గతంలో మంత్రి తుమ్మల అధికారులతో చర్చించారు. పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా మళ్లీ తెరపైకి వచ్చారు. ఈ క్రమంలో ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రిలాగా కాకాపోయిన కొంతయినా చేసి భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా

మిగతా 2వ పేజీలో..

# ఇందిరమ్మ ఇళ్లలో ఎంపి కోటా పెట్టాలి

## సిఎం రేవంత్‌కు రఘునందన్ లేఖ

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఇందిరమ్మ ఇళ్లలో ఎంపిలకు వాటా ఇవ్వాలని కోరుతూ..తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు బహిరంగలేఖ రాశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు కూడా 40 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా 17మంది ఎంపీలకూ అవకాశం కల్పించాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత పెరగడానికి ఇది దోహదపడుతుందన్నారు. పేద ప్రజలకు మరింత న్యాయం జరగడం కోసమే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఇందులో వినియోగిస్తున్నట్లు- వివరించారు. గతంలో ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ వెంటనే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు- రఘునందన్‌రావు లేఖలో పేర్కొన్నారు.

# మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ఒకే సినిమాగా బాహుబలి విడుదల

## అక్టోబర్ 31న విడుదలకు నిర్ణయం

**హైదరాబాద్- నీలగిరివార్త :** బాహుబలి సినిమాతో తెలుగు ఇండస్ట్రీని హాలీవుడ్ రేంజ్ కు తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి.. ఈ మూవీ అభిమానులకు సర్ ప్రైజ్ ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన 'బాహుబలి' విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ఈ మూవీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రెండు భాగాలను కలిపి ఒకే మూవీగా తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి: ది ఎపిక్' టైటిల్‌తో ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దగ్గుబాటి రానా, అనుష్క శెట్టి, తమన్నా హీరోయిన్లుగా.. రమ్య కృష్ణ, నాజర్, సత్యరాజ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈమూవీ తొలి భాగం 'బాహుబలి: ది బిగినింగ్' జూలై 10, 2015న విడుదలైంది. రెండో భాగం 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలైంది. భారతీయ సినీ చరిత్రలోనే తొలిసారి రూ.వెయ్యి కోట్లు వసూల్ చేసిన చిత్రంగా ఈ మూవీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండు భాగాలు.. ఒకే సినిమాగా వస్తున్న 'బాహుబలి: ది ఎపిక్'ను చూసేందుకు ఎదురుచూస్తున్నట్లు మూవీ లవర్స్, అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

# నోయిడా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**నోయిడా- నీలగిరివార్త :** నోయిడా సెక్టార్ 8లోని ఒక రసాయన కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఫ్యాక్టరీ ఆవరణ నుండి పెద్ద ఎత్తున దట్టమైన పొగలు ఎగసిపడటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురియ్యారు. భారీగా మంటలు చెలరేగుతుండటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక దళాలు హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించాయి. అగ్నిమాపక దళం తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కార్మికులను చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

మొదటిపేజీ తరువాయి..

మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తోపాటు కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతాదృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ వ్యవహారాలపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా ఈ సంస్థ మారిందని, ఇది ప్రజాస్వామ్యానికి శోచనీయ పరిణామమని విమర్శించారు.

# భద్రాద్రి అభివృద్ధికి చర్యలేవీ

మొదటిపేజీ తరువాయి..

ఉందని నాటిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయినా ఆలయ అభివృద్ధి ప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేపట్టి భద్రాద్రినిపర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

# తల్లిని బండరాయితో మోది హత్య

**నిజామాబాద్- నీలగిరివార్త :**పింఛన్ డబ్బుల కోసం తల్లిని ఓ దుర్మార్గ కుమారుడు హత్య చేసాడు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని వర్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మోస్రా మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గొల్ల సాయవ్వ (57) కుమారుడు గొల్ల సాయిలు తల్లి పింఛన్ డబ్బుల విషయంలో గొడవ పడి డబ్బుల ఇవ్వకపోవడంతో తల్లిని బండరాయితో తల, ఛాతి, కడుపు మీద బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సాయవ్వను బోధన్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి వైద్యులు పరీక్షించగా ఆమె అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలి చెల్లెలు కొడుకు జెట్టి మహేష్ పోలీసులకు ఫిర్యాదు మేరకు వర్ని ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# రెండేళ్లలో బుల్లెట్ రైలు!



- రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం
- 2027 నాటికి దేశంలో ప్రారంభం
- వచ్చే ఐదేళ్లలో పట్టాలెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్ల పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

# ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ కంపనలు

- హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4గా ఉన్నట్లు గుర్తింపు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు- హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ ఢిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. మరోవైపు, ఢిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

# పురోగతిలో అమెరికాతో వాణిజ్య చర్చలు

## వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** అమెరికాతో వాణిజ్యచర్చలు నడుస్తున్నాయని వాణి జ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగ ర్వాల్ గురువారం తెలిపారు.భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధానకర్తగా ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపారు. త్వరలోనే ఒకకొలిక్కి అవకాశం ఉన్నట్లు కని పిస్తోంది. వాస్తవానికి ట్రంప్ విధించిన డెడ్‌లైన్ గడువు జూలై 9తో ముగిసిపోయింది.అయితే కొన్ని దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు పొడిగించారు. అయితే అమెరికా..భారత్‌లో వ్యవసాయం, పాడి పరిశ్రమపై మినహాయింపులు కోరుతోం ది.ఈ రెండు కూడా భారతదేశంలో చాలా సెంటిమెంట్. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు సం దిగ్ధంలో పడ్డాయి. తాజాగా ఇదే అం శంపై గురువారం రాజేష్ అగర్వాల్ స్పం దించారు. ఎగుమతి లాజిస్టిక్స్‌పై జరిగిన కార్యక్రమంలో అగర్వాల్ వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడారు. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారతదేశం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ ఒప్పందం యొక్క మొదటి దశను సెప్టెంబర్-అక్టోబర్ నాటికి ముగించడానికి లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- చెప్పారు. భారతదేశం ఇప్పటి వరకు 26 దేశాలతో 14కి పైగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అమలు చేసిందని అగర్వాల్ అన్నారు. ప్రస్తుతం ప్రధాన మార్కెట్లతో అనుసంధానం అవుతున్నామని.. ఇప్పటికే యూకేతో ఒక ఒప్పందాన్ని ముగించినట్లు- పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో కూడా చర్చల దశలో ఉన్నట్లు- తెలిపారు. ఇక భారతదేశం.. చిలీ, పెరూ వంటి లాటిన్ అమెరికన్ దేశాలతో కూడా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నట్లు- చెప్పుకొచ్చారు. ఆస్ట్రేలియా, యూఏఈలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని.. న్యూజిలాండ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు- వెల్లడించారు.

# 42శాతం బిసి రిజర్వేషన్ల అమలు

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుం దన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈరోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు.మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామన్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకువస్తున్నట్లు వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు విడుదల చేశామని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహిం చాలని నిర్ణయించారు.గతంలో పదేళ్లపాటు రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలోసవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది.

# అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

మొదటిపేజీ తరువాయి..

గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడంమంచి అవకాశం అని చెప్పారు.సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు.

# వేగంగా ముందుకు ఏపీలో పి4 లక్ష్యాలు

మొదటిపేజీ తరువాయి..

సీఎం క్యాంప్ కార్యాలయంలో పీ4 - జీరో పావర్టీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అందులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండేందుకు 18,332 మంది పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఉన్నత వర్గాల వారు ముందుకు వచ్చారని వివరించారు. అయితే వీరి ద్వారా 1,84,134 మంది బంగారు కుటుంబాలకు చేయూత అందనుందని సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండే వారిని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

మొదటిపేజీ తరువాయి..

మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు కోరారు.

# సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి..

భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీం కోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటి వరకూ సిట్ అధికారులను ప్రభాకర్‌రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. సభ్యత్వాలు కూడా డిజిటల్ రూపంలో ఉంటాయని తెలిపారు. గ్రామ, మండల,జిల్లా కమిటీలు సహా అనుబంధ సంఘాల కమిటీలను కూడా ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఆక్టోబర్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు.కార్యకర్త కేంద్రంగా పార్టీ నిర్మాణం జరుగుతుందని గొప్పగా చెప్పారు. కమిటీల ఏర్పాటు తర్వాత జిల్లాల వారీగా శిక్షణా తరగతులు నిర్వహిస్తామనికూడా చెప్పారు. సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తయితే కనీసం పార్టీ పదవులైనా దక్కుతాయన్న ఆశావహులలో కేటీఆర్ ప్రకటన ఆశలు రేపింది. కానీ రజతోత్సవ సభ ముగిసిపోయి రెండున్నర నెలలు గడిచిపోయినా మళ్లీ కేటీఆర్ నోటి నుంచి పార్టీ సంస్థాగత ఎన్నికల ఊసు విన్పించక పోవడంతో వారంతా ఇంకెప్పుడా? అని ఎదురుచూస్తున్నారు.

# గులాబీ సంస్థాగతం ఊసేది?

## గ్రామశాఖ నుంచి రాష్ట్ర కమిటీ దాక కార్యవర్గాలు ఖాళీ!

రాజకీయ పార్టీ మనుగడకైన సైద్ధాంతిక పునాది, సంస్థాగత నిర్మాణం కీలకం. బీఆర్ఎస్‌కు సైద్ధాంతిక పునాది తెలంగాణ నినాదమే. తెలంగాణ అభివృద్ధి, దాని హక్కుల కోసమే పోరాడుతున్నానని చెబుతూ ఉంటుంది. బీఆర్ఎస్‌గా పేరు మార్చుకున్న పిదప పార్టీలో తెలంగాణ ఆత్మ కొరవడిందన్న విమర్శలు వచ్చాయి. ఇక సంస్థాగతం ప్రక్రియ చూస్తే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో సక్రమంగానే సాగిన గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీల ఎన్నికలు పార్టీ అధికారం లోకి వచ్చాక గాడి తప్పాయి. పార్టీ రాష్ట్ర కమిటీని చివరి సారిగా 2017లో ప్రకటించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చాక సంస్థాగత ఎన్నికల ప్రక్రియను కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్న విమర్శలు ఉన్నాయి. ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇన్‌చార్జీలతోనే పార్టీని నడిపిస్తున్న పరిస్థితి కొనసాగుతోంది. మధ్యలో 2021లో గ్రామ, మండల కమిటీలను వేశారు. 2022లో 33జిల్లాలకు జిల్లా అధ్యక్షులను ప్రకటించినప్పటికి జిల్లా కార్యవర్గాలు అనుబంధ కమిటీల నిర్మాణాలను విస్మరించారు. ఇక అప్పటి నుంచి సంస్థాగత ఎన్నికల నిర్వహణ కోసం గులాబీ క్యాడర్ ఎదురుచూస్తున్నది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల పెత్తనం ఇష్టంలేని వారంతా వారి గెలుపు కోసం పనిచేయకపోవడం కూడా పార్టీ ఓటమికి ఒక కారణమన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఆ ధోరణి పార్లమెంటు ఎన్నికల్లో మరింత పెరిగింది. అధికారం కోల్పోయాకైనా ఆత్మవిమర్శ అంతర్మథనంతో పార్టీ ప్రక్షాళన పునర్నిర్మాణం చేస్తారనుకున్న వారికి ఎప్పటిలాగే నిరాశే ఎదురవుతోందని పార్టీ వర్గాలు వాపోతున్నాయి. పార్టీ పదవులైనా లేకుండా ఖర్చులు పెట్టుకుని పార్టీని నడిపించడం ఎందుకన్న స్తబ్దత క్యాడర్‌ను ఆవహించిందని కొందరు నాయకులు ప్రైవేట్ సంభాషణల్లో చెబుతున్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో బీఆర్ఎస్ అధిష్ఠానం పార్టీ సంస్థాగత పదవులను భర్తీ చేస్తుందా? లేక స్థానిక ఎన్నికలు ముగిశాకే నిర్వహిస్తారా? అన్న గందరగోళం పార్టీ క్యాడర్‌లో నెలకొంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## మేలు రకం పశు గ్రాసంతో అధిక దిగుబడి



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

మేలు రకం పశుగ్రాసంతో అధిక దిగుబడి వస్తుందని, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ చిందాడ సత్యం అన్నారు. చిడికాడ మండలం జైతవరం గ్రామంలో, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వి. చిట్టి నాయుడు సూచనల మేరకు పెద గోగాడ పశు వైద్య అధికారి పర్యవేక్షణలో, పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా, గురువారం పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కోడూరు సత్యవతి ఎంపీటీసీ ముత్యాల నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు . ఈనెల 7 నుండి 14 వరకు పశుగ్రాస వారోత్సవాలుజరుగుతాయన్నారు. సబ్సిడీ పశుగ్రాస విత్తనాలు, జొన్న , పిల్లి పెసర వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో, పచ్చి మేత ప్రాముఖ్యత గురించి శాస్త్రీయ పద్ధతిలో, పశుగ్రాసాలను పెంచే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు వెంకటరమణ పాడి రైతులు గ్రామ ప్రజలు,పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా పిటిఎం 2.0



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీ మోడల్ స్కూల్ మంచాల (చీడికాడ) లోమెగా పి టీఎం 2.0 అత్యంత ఘనంగా నిర్వహించారు .స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ , గ్రామ పెద్దలు, మండల అధికారులు, ఎంపీడీవో వి హేమ సుందర రావు, మండల ప్రత్యేక అధికారి మూర్తి, తల్లిదండ్రులు, పి ఎం సి సభ్యులు,విద్యార్థులు సిబ్బంది సమక్షంలో కార్యక్రమం అజెండా ప్రకారం నిర్విఘ్నంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని,ఆ దిశగా విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. ట్రిపుల్ ఐటీ, షైనింగ్ స్టార్స్ పూర్వ విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి సేవలకుగాను ఎమ్మెల్యే సత్కరించారు.అదేవిధంగా విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని సందేశాన్ని ఇచ్చారు. తదుపరి, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎంపిడిఓ, డీఎస్ఓ తల్లిదండ్రులు,విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడంతో కార్యక్రమం ముగించారు.

## జ్ఞానాన్ని బోధించేది గురువు: ఎంపీ



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

అజ్ఞానం అనే అంధకార నుండి జ్ఞానం అనే వెలుగు మార్గంలోకి నడిపించడానికి మార్గమే గురువు అని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. కొవ్వూరు రామానంద గౌడీయ మఠం లో బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి తాడిమళ్ళ విజయ వాణి ఆధ్వర్యంలో గురువారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అజ్ఞానమనే చీకటి నుంచి జ్ఞానం అనే వెలుతురు వైపుకు నడిపించేవారే గురువు అన్నారు. వెలుతురు వైపు అంటే అత్యున్నత స్థాయి అయినటువంటి ఆధ్యాత్మికత అని, ఆ స్థాయిని చేరాలంటే గురువుల అవసరం ఉంటుందన్నారు. అనంతరం మఠం నిర్వాహకులు వామన మహారాజు, మహా మహోపాధ్యాయ దోర్భల ప్రభాకర శర్మ, ఎబిఎన్ పిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు, యోగ గురువు మడిచర్ల రామచంద్ర రావు, వారహి పీఠం అధిపతి దుర్గాప్రసాద్ లను ఎంపీ చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, పరిమి రాధాకృష్ణ, పిల్లలమర్రి మురళీ కృష్ణ, బోడపాటి ముత్యాలరావు, ముప్పరాజు శ్రీనివాసరావు, బూసి సురేంద్రనాద్ బెనర్జీ, టిఎన్వి రమణమూర్తి భక్తులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో జనసేన పార్టీ ఆందోళన



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు నియోజకవర్గం లో సొసైటీ అధ్యక్షులు నియామకంలో టిడిపి కూటమి ధర్మాన్ని పాటించడం లేదని కొవ్వూరు జనసేన ఇన్చార్జ్ టీవీ రామారావు అన్నారు నాయకులు కార్యకర్తలతో రోడ్ కం రైల్వే వంతెన వద్ద బుధవారంఆందోళన చేపట్టారు. టీవీ రామారావు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం లో మొత్తం 14 సొసైటీలు ఉండగా కేవలం జనసేనకి ఒకటి మాత్రమే కేటాయించడం నియోజకవర్గ ఇన్చార్జికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకపోవడం మూడు సొసైటీలు అడిగితే ఒక్క సొసైటీ ఇచ్చారు. మాకు చెప్పకుండా మా జనసేన పార్టీ నాయకులు వారికి అనుకూలంగా ఉన్నవారికి ఆ ఒక్కటి ఇచ్చారు.రాబోయే రోజుల్లో జరిగే లోకల్ బాడీ ఎలక్షన్లో ఇదే పొత్తు ధర్మం పాటిస్తే జనసేన పరిస్థితి ఏంటని కొవ్వూరు నియోజకవర్గం జనసేన మనుగడా ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐతం మణికంఠ, ఆవుడు కృష్ణుడు, విత్తం నాని, నామన చిన్న బూరయ్య, సిద్ధి రామకృష్ణ, చీకట్ల సతీష్, ఏరుబండి సురేష్, బరిగంటి శీను, దూసనపూడి రామాంజనేయులు కడ దారి నవ్య, కన్నాజి రామాంజనేయులు, బుద్ధల గాంధీ అధిక సంఖ్యలో మూడు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాగొలపల్లి సొసైటీ అధ్యక్షులుగా అనపర్తి ప్రసాద్



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం రాగోలపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘ అధ్యక్షునిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనపర్తి ప్రసాద్ నియమితులయ్యారు. సభ్యులుగా బలపాటి శివరామకృష్ణ, బాలచంద్రరావు నియమితులయ్యారు.

# కోట్నాపల్లి నల్లరాయి దోపిడి పై సీబీఐ దర్యాప్తు చేపట్టాలి

### కారకులైన అధికారులను కఠినంగా శిక్షించాలి

### ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్.

హుక్కుంపేట నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం కొట్నాపల్లి నల్లరాయి క్వారీ అనుమతులు మరియు వాటి నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు.ప్రలోభాలకు లొంగిపోయిన అధికారులు తప్పుడు నివేదికలు సృష్టించి అనుమతులు మంజూరు చేయించారు. దాని ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారాయి. వీటిపై సీబీఐ సమగ్ర విచారణ చేపట్టాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉప అధ్యక్షులు టి. క్రిష్ణరావు పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్నాపల్లిలో క్వారీ నిర్మాణం పై పిసా గ్రామ సభ తీర్మానం లేనందున,ఆదివాసీ గిరిజన సంఘం గతంలో తీవ్రస్థాయిలో వ్యతిరేకించినట్లు వారు గుర్తు చేశారు.అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్,స్థానిక ఐటిడిఎ పి ఓ మరియు సబ్ కలెక్టర్ కల్పించుకొని ఈ క్వారీ ఏర్పాటు అభివృద్ధిలో భాగమని, ఎన్ హెచ్ ఈ 516 రోడ్డు నిర్మాణం కోసం క్వారీ ఏర్పాటు జరుగు తుందనీ, క్వారీ ప్రభావిత గ్రామల ప్రజలకు,గిరిజన సంఘం నాయకులకు తెలియజేసినట్టు వారు పేర్కొన్నారు. అప్పటి అధికారులు పరిమితులతో కూడిన అనుమతులు జారీ చేసినట్టు వారు తెలిపారు.వాటిని ఆసరగా చేసుకొని క్వారి యజమానులు అనుమతులు ముగిసినప్పటికీ అధికారులకు నెలవారీ మామూళ్లు ముట్టజెపి క్వారీ యధావిధిగా నిర్వహిస్తూ భారీ ఎత్తున దోపిడికి పాల్పడుతున్నారు.తక్షణమే సిబిఐ విచారణ జరపాలని లోపాయికార ఒప్పందం కుదుర్చుకోన్న సంబంధిత అధికారులను







కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. క్వారీ ప్రభావిత బాధిత ప్రజలు గత నెల రోజులుగా చేపడుతున్న ఆందోళనలకు ఎట్టకేలకు స్పందించిన రెవెన్యు అధికారులు తూతూ మం త్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.క్వారీ శాశ్వతంగా మూసివేయాలి! క్వారీ వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని రెవెన్యూ అధికారులే ప్రజలను ఇప్పించాలి! క్వారీ ఎగ్రి మెంట్ ప్రకారం పంచాయితీకి చెల్లించాల్సిన డబ్బు తక్షణమే చెల్లించాలి!ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘించి నిర్వహించిన అక్రమ మైనింగ్ పై ప్రశ్నించిన బాధితులపైనా, వాటిని నిజాయితీగా భాహ్యప్రపంచానికి తెలిలజేసిన మీడియా ప్రతినిధులు పైనా బనాయించి అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

## విజయవంతమైన మెగా పేరెంట్స్ సమావేశం

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు. గంగులయ్య, టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ కిల్లు.రమేష్ నాయుడు, టీడీపీ మాజీ మంత్రి వర్యులు మణికుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లి తండ్రుల సమక్షంలో పిల్లలకు దిశానిర్దేశం చేశారు.ముందుగా వంపూరు గంగులయ్య కి పూలతో,బోకెళతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు తల్లి తండ్రుల కూడా బాధ్యత తీసుకొని పిల్లలు ఏం చేస్తున్నారు, వాళ్ళ ప్రవర్తన ఎలా ఉన్నది అనేది అనుక్షణం మనం గమనించాలని కోరారు. విద్యా రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని, పిల్లలకు స్కూల్ యూనిఫాం దగ్గర నుండి, స్కూల్ బ్యాగ్ లు క్వాలిటీతో ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వివరించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించి డొక్కా సీతమ్మ గొప్పతనాన్ని వివరించారు. భవిష్యత్తులో ఆదర్శ మూర్తి డొక్కా సీతమ్మని ఆదర్శంగా తీసుకోవాలనీ విద్యార్ధులకు తెలిపారు.చదువుకున్న ప్రతి విద్యార్థి విద్యార్దులకు తల్లికి వందనం పథకం ద్వారా తల్లి తండ్రుల ఆర్థిక భారం తగ్గించడానికి కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్న అందరికీ పథకం అందేలా చర్యలు తీసుకుంటున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు.గంజాయి నీ నిర్మూలించాలని ఆలోచన చేసి రైతాంగానికి గిట్టుబాటు ధర వచ్చేలా, రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని లక్ష్యంతో రైతులకు అండగా ఉండ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నారనీ తెలిపారు. సంక్షేమం, పాటు అభివృద్ధి



చెయ్యాలని కంకణం కట్టుకొని పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు.తాను ఇదే కళాశాలలో చదువుకున్న ఇక్కడ లోటుబాట్లు లేకుండా చూడాలని ఆర్థిక సహాయం చేస్తానని చెప్పారు. అనంతరం ఆదర్శ మూర్తి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో విద్యార్ధిని విద్యార్దులు వారి తల్లి తండ్రుల సమక్షంలో భోజనం కార్యక్రమం నిర్వహించారని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క తల్లి తండ్రులకు మొక్కలు పంపిణీ చేశారు.అనంతరం విద్యార్ధిని విద్యార్దులు, వారి తల్లి తండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్కూల్ సిబ్బంది, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొర్ర కమల్ హాసన్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలత, జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందోలి. మురళీ కృష్ణ, జనసేన పార్టీ పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి. నగేష్, జనసేన పార్టీ ఐటీ టీమ్ కో- ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్,కార్యనిర్వహణ సభ్యులు వంపూరు. సురేష్, మండల నాయకులు కుంచె. దేవేంద్ర ప్రసాద్, లంకేల. పవన్ తేజ్, వంపూరు. రమేష్, టీడీపీ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు జ్యోతి కిరణ్ గోవింద్ తల్లి తండ్రులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద భారీ అన్న సమారాధన



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

స్థానిక స్వయం భు గంగా సమేత గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద గురువారం గురు పౌర్ణమి సందర్భంగా భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. అన్నదాన కమిటీ, ఉత్సవ కమిటీ, దాతల సహకారంతో ప్రతీ నెల పౌర్ణమి నాడు అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గూనూరు సురేష్, ఈ.వో ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు ఆర్.సరస్వతి పాల్గొన్నారు.

## యోగా గురువుకు సత్కారం



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

గురు పౌర్ణమి సందర్భంగా లక్ష్మివారం చోడవరం ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో పతంజలి యోగా కేంద్రం గురువు పుల్లేటి సతీష్ ను, యోగాకేంద్రం అభ్యర్థి ఒమ్మి బాబ్జి దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పతాంజలి యోగా కేంద్రం చైర్మన్ పసుమర్తి శేష అశోక్, యోగ ట్రైనర్స్ భోగవిల్లి గణేష్, కొట్టాపు హరి కిరణ్ని కూడా సత్కరించారు. గురు పాద పూజలు జరిపి, ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో యోగా కేంద్రం సభ్యులు లాయర్ శ్రీనివాస్, ఓరుగంటి రాంబాబు, ఉప్పల నానాజీ, రేపాక రమేష్ మాస్టారు, రెడ్డి అప్పారావు, భోగవిల్లి రవితేజ, శ్రీకాకుళపు జగదీష్ ,మమత, శ్రీహిత యోగ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లి దండ్రుల భాగస్వామ్యంతోనే విద్యాభివృద్ధి

### ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడ్







డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతోనే గిరిజన విద్యాభివృద్ధి దోహదపడుతుందని ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడ్ అన్నారు జాముగుడ ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు పాఠశాలలో సందర్శించిన ఆయనకు విద్యార్థుల ఆహ్వాన పత్రికలు, పూలబొక్కెలతో ఆహ్వానించారు. సరస్వతిదేవి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడ్డారు. గిరిజన విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతోందన్నారు. వసతితో కూడిన విద్యతో గిరిజన విద్యార్థులు, విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాల కల్పనతో విద్యాభివృద్ధిని అమలు చేస్తోందన్నారు విద్యతో పాటు సంపూర్ణ భోజన మెనూతో విద్యార్థులు శారీరక ఎదుదలకు తోడ్పాటునందిస్తున్నామన్నారు. గిరిజన చిన్నారులు బడిలో ఉండి సంపూర్ణంగా విద్యనభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సాహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల విద్య సామార్థ్యా ప్రామాణికలతో గ్రేడులు వారిగా విభజించి వారి విద్యాభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనయే లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. కేజీబీవీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో అరకు సీఐ హిమగిరి పాల్గొని మాట్లాడారు బాల్య వివాహాలు విడనాడాలని, గంజాయి, మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

## వేద పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

కొవ్వూరు, నీలగిరి వార్త ప్రతినిధి

వాడపల్లి మహర్షి మహేష్ యోగి జీ దివ్య దిశా నిర్దేశంలో, వేద విద్యా మార్తాండ్ బ్రహ్మచారి గిరీష్ జీ మార్గదర్శకత్వం లో కొవ్వూరు మండలం వాడపల్లిలోని మహర్షి వేద విజ్ఞాన్ విద్యాపీఠంలో గురువారం గురు పూర్ణిమ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని గురు పూజన్ స్వస్తి వచనంతో ప్రారంభించారు. మహర్షి వేద పాఠశాల ఇన్ఛార్జ్ శ్రీ దినేష్ కుమార్ సక్సేనా మాట్లాడుతూ గురువు నందు దైవత్వం చూడాలన్నారు. గురువు ప్రత్యక్ష దైవం అని, గురువుల పై ఎప్పుడూ భక్తి భావం తో మెలగాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహర్షి ఇన్స్టిట్యూట్ ప్రణాళికల గురించి తెలియజేసారు. వేద పాఠశాల విద్యా



ర్థులు సామూహిక ధ్యానం చేసారు. ట్రాన్సెండెంటల్ మెడిటేషన్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఇంఛార్జ ఇ జ్ఞానదన్ రావు, వేద ఆచార్య ఎ, సుబ్రమణ్యం శర్మ, ప్రీతమ్ పాండే, శివశంకర్, హరిప్రసాద్ ఉపాధ్యాయ్, బటుక్ పాల్గొన్నారు.

## శాకంబరి అవతారంలో మరిడిమాంబ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



ఆషాఢ బహుళ పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని గురువారం నరసయ్యపేటలో వేంచేసిన మరిడిమాంబ అమ్మవారు శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఆషాడ మాసంలో పౌర్ణమి నాడు అమ్మ వారిని కాయగూరలతో శాకంబరిగా అలంకరించి మొక్కులు తీర్చుకోవడం సనాతన సాంప్రదాయం. గాంధీ గ్రామం, నంసయ్యపేట గ్రామాలకు గ్రామ దేవతగా మరిడిమాంబ చోడవరం లో దుర్గమ్మ పండగ చీడికా రోడ్డులో గల విలిసియున్న ఆషాడ మాసం బోనాల పండగ అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు కొలువై ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిడిమాంబ అమ్మవారికి వేకువ జాము నుండి మహిళలు, భక్తులు పసుపు కుంకుమలు అందజేసి మొక్కులు తీర్చుకున్నారు.

# యోగా గురువు గారెల వెంకటేష్‌కి గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా సన్మానం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ గుల్ మోర్ పార్క్ శిరిడి సాయి బృందావనం క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రాఘవేంద్ర శర్మ జి కి మరియు గుల్మోర్ పార్క్ అధ్యక్షులు షేక్ కాసిం కి ఆర్కే సాయన్న ముదిరాజ్‌కి మిగతా గురువులందరికి సన్మానం శుభాకాంక్షలు తెలియజేశారు రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి గురువులు తల్లిదండ్రులు మీ గౌరవించాలి మనందరం విద్యాబుద్ధులు నేర్పించే గురువులను కూడా గౌరవించాలి మనం అందరం సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవం మర్యాదలతో మన జీవితం గడపాలి భగవద్గీత ప్రతి ఒక్కరూ చదవాలి అని అన్నారు గురువులందరికీ వ్యాస మహా గురుపౌర్ణమి సందర్భముగా పాదాలకు సాష్టాంగ నమస్కారం చేస్తూ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.

భారతదేశ పూర్వకాల సంస్కృతి గురువులను పూజించి గౌరవించే గొప్ప సంప్రదాయం ఋషుల నుండి వేద కాలం నుండి కొనసాగుతూనే ఉంది . భారత సంస్కృతిని ప్రపంచం మొత్తం ఒప్పుకొని అనుసరించే వాళ్ళు కూడా చాలామంది ఉన్నారు. గురుపౌర్ణిమ ఉత్సవం గచ్చిబౌలి డివిజన్లోని నేతాజీ నగర్ కాలనీ సాయిబాబా దత్తాత్రేయ స్వామి సమేత మందిరంలో ఘనంగా గొప్పగా ఉత్సవం జరిగింది. భక్తులు ఎందరో మహిళలు పురుషులు బాలబాలికలు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి భోజనాలు కూడా చేయడం జరిగింది.

మానవ జన్మకు తొలి గురువులు కన్నతల్లి , తండ్రి గురువుగా భావించి సంస్కారం, ఆధ్యాత్మికం, చదువు , బ్రతుకు దారి నేర్పించే గురువులు వారికీ నిండు హృదయపూర్వక నమస్సుమాంజలి అని బేరీ రామచంద్ర యాదవ్ గురువు స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరికి సాష్టాంగ నమస్కారములు తెలియజేయడం జరిగింది. గురువు అనగా మంచిని నేర్పించడం. చదువు, విలువిద్య, జ్ఞానం, బ్రతుకు తెరువు దారి లాంటివి ఏవైనా మంచి బోధించి నేర్పించిన వాళ్లే గురువులు ఆ గురువులకు నా సాష్టాంగ నమస్కారములు అని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. నేతాజీ నగర్ వాసులు శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ వ్యాస మహర్షి గురుపౌర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు.

సాయిబాబా దత్తాత్రేయ సమేత మందిరంలో పూజారి ను ఘనంగా సన్మానించడం జరిగింది. కాలనీ అధ్యక్షులైన బేరి రామచంద్ర యాదవ్ ని ఎన్ ఎన్ రెడ్డి గారు ఆర్కే సాయన్న ముదిరాజ్, లింగంపల్లి పెద్దలు సురేందర్ రెడ్డి సన్మానించడం జరిగింది. గుల్మోర్ పార్క్ అధ్యక్షులు గురువులు ప్రొఫెసర్ కాసిం సార్ ని కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. సాయిబాబా మహారాజ్ కి జై సంగారెడ్డి ఆశ్రమం నుండి హిమాలయ పర్వతాలలో తపస్సు చేసిన పెద్ద గురువు హాజరు కావడం విశేషం. గురువుల వారికి కాలనీవాసులు అభిమానులు పాధ పూజ చేయడం కూడా జరిగింది.

గురు పూర్ణిమ పండుగ

ప్రతి సంవత్సరం నేతాజీ నగర్ మందిరంలో జరుపడం ఆనవాయితీగా వస్తున్నది. ఆలయాల్లో ముఖ్యంగా దేవాలయం విద్యాలయం జ్ఞానం పొంది సమాజానికి మేలు చేసే గ్రంథా ఆలయం గొప్పవి. గురు పూర్ణిమ ఘనంగా జరుపుకొని భోజనాలు ముగించుకుని వెళ్లడం జరిగింది ఈ గురు పూర్ణిమ ఉత్సవంలో ఇద్దరూ పూజారులతో పాటు గుల్ మోహర్ కాలనీ అధ్యక్షులు విద్య గురువులు ప్రొఫెసర్ కాసిం నేతాజీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, సోషల్ ఆర్గనైజర్ లింగంపల్లి ముఖ్య నాయకులు ఎన్ ఎన్ రెడ్డి , ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి యోగ గురువు వెంకటేష్ ముదిరాజ్ గురూజీ బిల్డర్ వెంకటేశ్వర్లు మరియు బేరి రామ్ చందర్



యాదవ్ వెంకటేష్ గురూజీకి ఘనంగా సన్మానించారు ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్ బోటిక్ మెన్స్ షాప్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి, సాయి బృందావన్ సాయి సేవకులు ఆగమయ్య గౌడ్, నారాయణ, అభిమానులు పెద్దలు బాలబాలికలు మహిళా మణులు కాలనీవాసులు చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులు హాజరై గురు పూర్ణిమ ఉత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.

# ఓల్డ్ నేరేడ్మెట్లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



మల్కాజ్గిరి నీలగిరి వార్త

గురు పౌర్ణిమని పురస్కరించుకొని ఓల్డ్ నేరేడ్మెట్ లోని సాయిబాబా మందిరంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేనీ సన్మానించారు. భక్తులు భారీఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ భక్తులు ఆలయ అభివృద్ధికై సహకరించి విరాళాలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పి.ఎస్. శ్రీనివాస్ , తపట్ల రమేష్, వరప్రసాద్, విజయ్, విష్ణు, రఘు,పద్మరాజు,ఆలయకమిటీసభ్యులు పాల్గొన్నారు.

# బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలకు గీతా ప్రవచనం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయము, హుడా కాలనీలో బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ మహిళ మోర్చా సమక్షంలో గీతా పారాయణ ప్రవచనం మహిళలకు ఆషాడమాసం గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. అలాగే వివిధ కళాకారులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పా రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు%డ%శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత! కొన్ని వేల సంవత్సరాల నుంచి లోకాన్ని ప్రభావితం చేస్తూ ఉంది. ప్రపంచం ఎంతగా మారినా, మనిషి జీవితం ఎంత మారినా... భగవద్గీత ఇప్పటికీ మనకి దారి చూపిస్తూనే ఉంది. పుట్టుక దగ్గర నుంచీ చావు దాకా, నాయకత్వం దగ్గర నుంచీ యుద్ధం దాకా ప్రతి రంగానికీ ఉపయోగపడుతోంది అన్నీ సందర్భంగా తెలియజేశారు.అలాగే గోరింటాకు సంబరాలు అంటే ఆషాడ మాసంలో మహిళలు తమ చేతులకు గోరింటాకు పెట్టుకుని జరుపుకునే సంబరాలు అని, ఇది ఒక సంప్రదాయ పండగలగా తెలంగాణలో జరుపుకుంటారని, మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని, అంటువ్యాధులను దూరం చేసుకుంటారని, ఈ సంబరాలు ఆషాడ మాసంలో ప్రత్యేకంగా మహిళలు జరుపుకుంటారని, ఈ గోరింటాకు సంబరాల కార్యక్రమాన్ని మహిళలు ఇంత పెద్ద ఎత్తున జయప్రదం చేసినందుకు, వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మోహన్ రావు మహేశ్వర్ , వేముల వేణుగోపాల్ , మహిళా నాయకులు పద్మా, మేరీ , పార్వతి , నిర్మల , వినయ దేవాల్ , శ్రీనివాస్ యాదవ్ పవన్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 14,15 తేదీల్లో కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు



**- జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపు**

తాండూరు / జూలై 10 :

వికారాబాద్ పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఈనెల 14,15 తేదీల్లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపునిచ్చారు. ఈ క్లాసుల జయప్రదానికి విరివిగా హార్దిక,ఆర్థిక సహకారాన్ని అందించి శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరారు. గురువారం తాండూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సామాజిక శిక్షణ తరగుతులు జయప్రదం చేయాలని కర పత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,కే శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకం లొ దళిత కుటుంబాలకు 12 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో ఎన్నికల ముందు ప్రగల్బాల్ పలకడం జరిగింది. కానీ ఇప్పటివరకు అంబేద్కర్ ఉన్నట్ట లేనట్టా అని ప్రశ్నించ్చారు. రాజీవ్ యువ వికాసం వలన దళితులకు ఒనగూరేదేమి లేదని అన్నారు. సంక్షేమ పథకాల జాడే లేదన్నారు. ఎన్నో ఆశలతో ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం దళిత యువకులు ఎదురు చూస్తున్నారని, ఏ ఒక్క స్కీమ్ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఉన్న గురుకులాలను ఎత్తివేయడం మానుకోవాలని అన్నారు. నాణ్యమైన విద్యా,వైద్యం అందరికి ఉచితంగా అందించాలని కోరారు. ఈ నెల 14,15 తేదీల్లో వికారాబాద్ జిల్లా కేంద్రం లో జరిగే క్లాసులకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు, క్లాసులకు ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబుతో పాటు రాష్ట్ర,నాయకులు, శోభన్, కోట రమేష్ హాజరై క్లాసులు బోధించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ తాండూర్ మండల నాయకులు న్.శానప్ప,కొత్తూరు చంద్రయ్య, రవి,కొప్పుల యాదప్ప, కృష్ణ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి ఆర్ కాలనిలో సమస్యలు పరిష్కరించాలి

**- మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసిన కాలనీ వాసులు**



తాండూరు / జూలై 10 :

ఎన్ టి ఆర్ కాలనిలో సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేశారు. గురువారం తాండూర్ 7 నెంబర్ వార్డ్ ఎన్టీఆర్ కాలనీలో గల పలు ప్రజా సమస్యలపై మున్సిపల్ లో మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్, కాలనీవాసులు మల్లికార్జున్, కాశీనాథ్, యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, షఫీ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామి కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలి

- అన్ని దానాల కన్నా అన్నధానం గొప్పది.
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్.

తాండూరు / జూలై 10 : శ్రీ దత్తాత్రేయు ని కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ఘాన్ గాపూర్ లో వెలిసిన శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రోచ్చారణల తో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదా లను అందజేస్తూ ఘనంగా సన్మానించారు.



గురుపౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమర్పణ నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ గురు పౌర్ణమి పురష్కరించుకొని అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాలకన్నా అన్న సమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకో వడం జరుగుతుందని వెల్లడించారు. గురువులు దైవంతో సమానం అన్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో యాలాల మండలం పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జుంటుపల్లి రఘు, వీరన్న, అశోక్,భక్తులు ఆలయ పూజారులు, తదితరులు ఉన్నారు.

# వైభవంగా సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి మహోత్సవం



హయత్ నగర్ నీలగిరి వార్త ప్రతినిధి (జూలై 10:

గురు పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ నగర్, హయత్ నగర్ బస్ డిపో వెనకాల హన్మగల్ హయత్ నగర్ లోని లో శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఉదయం ఐదు గంటల 16 నిమిషాలకు కాగడ హారతి, ఆరు గంటలకు మంగళ స్నానం, క్షీరాభిషేకం, ఏడు గంటలకు,ఆలయ ప్రత్యేక పూజ, మంత్ర పుషం, దూప్ హారతి,పల్లకి సేవ,శెజ హారతి, మరియు గురు పౌర్ణమి ప్రత్యేక పూజ కార్యక్రమాలు వేలాది మంది భక్తుల సమక్షంలో నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొండ శ్రీకాంత్ గుప్త మాట్లాడుతూ పవిత్రమైన గురువారం గురు పౌర్ణమి రోజున ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా భక్తులందరికి శుభం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, రాజీవ్ గృహకల్ప, గచ్చిబౌలి డివిజన్ లోని నేతాజీనగర్ మరియు పలు కాలనీలలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి పిలుపు మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. తెల్లవారు జాము నుండే సాయిబాబా దేవాలయానికి భక్తులు పోటేత్తారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారు. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడు. ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందని వివరించారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, నారాయణ, లక్ష్మణ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, మనోజ్, శ్రీనివాస్, కుమార్, మహేందర్, షఫీ మహిళలు చంద్రకళ, లక్ష్మి, కుమారి, సుధారాణి, గంగ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాయిబాబా మందిరంలో గురుపౌర్ణిమ మహోత్సవం



**- ప్రముఖ వ్యాపారవేత్త శంకర్ యాదవ్ అన్న ప్రసాద వితరణ**

**- పాల్గొన్న ప్రముఖులు,వేల మంది భక్తులు**

తాండూరు / జూలై 10 :

శ్రీ సద్గురు షిరిడి సాయి బాబా దేవాలయం లో గురు పౌర్ణిమ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం యాలాల మండలం కొకట్ రోడ్డు మార్గంలోని సాయిబాబా దేవాలయంలో జరిగిన గురు పౌర్ణిమ వేడుకలలో సాయిపుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత బానోళ్ల శంకర్ యాదవ్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన సాయిబాబా హారతిలో శంకర్ యాదవ్ చంద్రకళ దంపతులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు శంకర్ యాదవ్ దంపతులకు స్వాగతం పలికి సాయిబాబా దర్శనం కలిపించారు. గురు పౌర్ణిమ మహోత్సవం సందర్భంగా సాయిబాబా ఆలయంలో శంకర్ యాదవ్ ప్రతి ఏట మాదిరిగానే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శంకర్ యాదవ్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఆర్పిఓఎల్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.

సాయిబాబా భక్తులు పెద్ద సంఖ్యలో అన్నదానం స్వీకరించారు. ఈ వేడుకలలో శంకర్ యాదవ్ తల్లిదండ్రులు బనోళ్ల హన్మయ్య, నీలమ్మతో పాటు బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, జొన్నల వినోద్, వేణు గోపాల్ రెడ్డి, మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, బంటు మల్లప్ప, మధు సుధన్ రెడ్డి, శంకర్ యాదవ్ తనయుడు అభినయ్ సాయి , తులసి ,వైష్ణవి , మాజీ ఎంపీపీ రాములు యాదవ్ , శ్రీనివాస్ మందిరం కమిటీ సభ్యులు సాయిలుగౌడ్ , నర్సిహ్మా, రవి మాల్ రెడ్డి, ఎల్లయ్య, రామ్ రెడ్డి, పూజారి సుమన్ పంతులు, కిషోర్ పంతులు పాల్గొన్నారు.



# దాతృత్వాన్ని చూపిన జోగాపూర్ యువకులు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జోగాపూర్ ఎస్ఎస్‌ఎస్సి 2011-2012 బ్యాచ్ యువకులు 25000 విలువ గల వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ వితరణ



చందుర్తి మండలం జోగాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వచ్ఛమైన నీరుకు దూరంగా ఉంటున్నారని భావించి జోగాపూర్ ఎస్ఎస్ఎస్సి 2011-2012 బ్యాచ్ యువకులు 25000 రూపాయల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ గురువారం రోజున అందించి ప్రధానోపాధ్యాయులు యెలిగేటి శ్రీలత చే ప్రారంభోత్సవం చేయడం జరిగింది అమరబండ సాయి, గొల్లపల్లి పవన్ గద్దరాశి అనిల్ పల్లి ప్రశాంత్ నాగం హరీష్ గద్దెరాశి రవి గొల్లపల్లి వంశీ భానుగంటి మనోహర్ రాజు గొల్లపల్లి నిఖిల్ తదితరులు విరాళదాతలుగా ఉన్నారు గుడిపేట ప్రధానోపాధ్యాయులు లకవత్ రవి ఎడ్ల కిషన్ పాము వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఏమ్మెల్యే అది శ్రీనివాస్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన మాల మహానాడు కొనరావుపేట మండల కమిటీ



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల మాల మహానాడు కమిటీ ప్రభుత్వ విప్ ఏమ్మెల్యే అది శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా మండల సంఘ భవనానికి నిధులు మంజూరు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు అని మాల మహానాడు కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాందాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల సుధాకర్ ఉపాధ్యక్షులు మాదాసు భూమయ్య క్యాషియర్ కూలేరు చంద్రయ్య బొల్లం శ్రీనివాస్ మాసం జనార్ధన్ ఎర్ర ఆగేష్ అంగూరి శంకర్ అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

# 20న దేవరకొండకు ముఖ్యమంత్రి రాక

**హెలిప్యాడ్ స్థల పరిశీలన చేసిన ఆర్డీవో ఏఎస్పీ ఎమ్మెల్యే**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఈనెల 20న దేవరకొండకు రానున్నట్లు సమాచారం. అందుకు సంబంధించి హెలిప్యాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరిశీలించాలి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు దేవరకొండ నియోజక వర్గానికి విచ్చేయుచున్న సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో హెలిప్యాడ్ సభ స్థలాన్ని దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక ,ఆర్డీవో రమణా రెడ్డితో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.ఈ పర్యవేక్షణలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయం సాధించాలి

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన 36 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫరూక్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణంలోని 36 వార్డు ఫరుక్ ఇంటికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి రాగా వార్డు ఇంఛార్జ్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫరూక్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ అభ్యర్థులకు 25% టికెట్లు ఇచ్చే విధంగా పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తో మాట్లాడుతానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఘనవిజయం సాధించాలని మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డుకి చెందిన నాయకులు మురళి, మధు,శ్రీను, వంశీ, ప్రవీణ్ నజీరు సిద్దు నరేష్ ప్రసాద్, సందీప్, నవీన్,రవి, జానీ వంశీ,శ్రవణ్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీను,లింగ,ఐజాక్, విష్ణు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**నిబంధనల ప్రకారం ఎరువులు విత్తనాలు విక్రయించాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని విక్రయదారులను అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం ముస్తాబాద్ మండలంలోని శ్రీనివాస్ ఎరువులు విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్ విక్రయ దుకాణాలను గోదాములను ఆవునూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఎరువులు విత్తనాలు దుకాణాల్లో ఎరువులు విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ ఎరువులు విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్ విక్రయ దుకాణాలలో, ఆవునూరు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేయగా కోరమండల్ మన గ్రోమోర్ గోదాములో యూరియా స్టాక్ లేనట్లు గమనించి సదరు దుకాణంకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణిమ వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

గురువులను ఘనంగా సన్మానించిన బీజేపీ నాయకులు

శ్రీ సరస్వతి శిశు మంది ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గురు పౌర్ణిమ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మాతాజీగా విధులు నిర్వర్తించిన శ్రీమతి సుజాత ని సన్మానించడం జరిగింది. అలాగే బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ ఆద్వర్యంలో గురువు లందరికీ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమం లో బాజాపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ తో పాటు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటిమహేష్ భాజాపా రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ గోపు బాలరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా బీజేపీ నాయకులకు పాఠశాల ఆచార్యులు మరియు మాతాజీల బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అతిథులు మాట్లాడుతూ వ్యాస మహర్షి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆషాడ మాసం శుద్ధ పౌర్ణమి రోజున గురు పౌర్ణమి జరుపుకోవడం జరుగుతుంది అని చెప్పారు. ముఖ్యఅతిథి పూర్వ శిశు మందిర్ వేములవాడ మాతాజీ శ్రీమతి సుజాత మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మాతాజీగా పనిచేయడం నా అదృష్టం అని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో చదువుకున్నటు వంటి విద్యార్థులు చక్కటి క్రమ శిక్షణతో ఉంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు శ్రీ యాచమనేని శ్రీనివాసరావు కార్యదర్శి మోటూరి మధు కోశాధికారి రాపెల్లి శ్రీధర్ పాఠశాల సమితి కార్యదర్శి శ్రీ గర్శకుర్తి వెంకటేశ్వర్లు సమితి కోశాధికారి నమిలికొండ నరహరి పాఠశాల సహకార్యదర్శి కొమురవెల్లి సంతోష్ మరియు ఆచార్యులు మాతాజీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు రాంప్రసాద్ తెలిపారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం..

**గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు..**

**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టడం తథ్యం.**

**ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





దేవరకొండ నీలగిరి వార్త

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం భూమి పూజ చేసిన సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని విధంగా రైతన్నల సంక్షేమం కోసం 9 రోజుల్లో 9 వేల కోట్లు పెట్టుబడి సాయాన్ని అందించింది మన ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు.పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఆశీర్వాదం మరింత ప్రోత్సాహాన్నిస్తుంది అని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీద అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం శ్రీకారం చుట్టబోతుంది అని అన్నారు.

కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక ఓటరు జాబితా తయారీ : జిల్లా కలెక్టర్ త్రిపాఠి

నీలగిరివార్త /జులై 10/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

పారదర్శక ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారు ల (బి ఎల్ ఓ ) పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్. త్రిపాఠి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులకి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా , 88- మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం, వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్ ఓలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.

తప్పులు లేని,పారదర్శక ఓటరు జాబితా తయారీలో బిఎల్ ల పాత్ర ప్రధానమని, ఓటరు జాబితా తయారీలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించాలని, ప్రజాస్వామ్యానికి ఓటరూ జాబితా ముఖ్యమని, అర్హులు మాత్రమే ఓటరుగా ఉండేలా చూడాలని, నాయకుల ఎంపికలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యమైన భారత దేశంలో ఎన్నికల్లో ఓటరు జాబితా కీలకమన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని బి ఎల్ ఓ లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ సందర్భంగా సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. వేములపల్లి తహసిల్దార్ హేమలత ,మాస్టర్ ట్రైనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు .



# శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు





దేవరకొండ నీలగిరి వార్త

గురు పౌర్ణమి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి నాధుడికి అభిషేకం నిర్వహించగా హిమాలయ నుండి తీసుకువచ్చిన గంగా జలంతో భక్తులచే అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం గీతా సత్సంగ సమితి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ గణపతి సచ్చినానంద స్వామీజీ మైసూర్ బృందం వారిచే భగవద్గీత పారాయణం నిర్వహించి అనంతరం సాయి బోధనలను వినిపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దొడ్డి సుధాకర్ ,కోశాధికారి కర్నాటి జనార్ధన్, పానుగంటి మల్లయ్య, ఆలంపల్లి నరసింహ, కర్నాటి పురుషోత్తం, లక్ష్మయ్య, అల్వాల్ రెడ్డి, రామాచారి, దామోదర్ రెడ్డి జయపాల్ రెడ్డి, మధు, కుంచకూరి సురేష్, కుంచకూరు లక్ష్మణ్ , నీలపాండరాయ్య, వాస వెంకటేశ్వర్లు, మోహనయ్య, చిలువేరు చంద్రమౌళి, నాగేశ్వరరావు, కుంచకూరి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్‌కు 25శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి

**-యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి**

**- ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి**

**- సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిస్థానం దృష్టికి తీసుకుని వెళతానని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తు యువతలోనే దాగి ఉందన్నారు. యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం, సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్ పాత్ర మరువలేనిదని చెప్పారు. దేశంలో నిరంకుశ పాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వానికి యువత త్వరలో చరమగీతంపాడి రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం ఖాయమన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికను అందిపుచ్చుకోని ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులను సామాజీక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు.యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహార్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాధవరెడ్డి, గుర్రం శ్యాంచరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రావ్యరెడ్డి, అంబేద్కర్, నవీన్ చారి, పట్టణ అధ్యక్షులు అంజత్ అలీ, మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, బాలు గౌడ్, రవి, రెబల్ శ్రీను, చేదే అంబేద్కర్, విజయభాస్కర్, ఏజాజ్, కుమార్, జావిద్, చెంచల నిఖిల్, కోరుకొప్పుల నరేష్, అజీం, కుక్కడపు మహేష్, పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శిగ నజీర్, వలి, సమీర్, నరేష్, అనిల్, శివ, అశోక్, ఎల్లేష్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం



మద్దిరాల నీలగిరి వార్త జూలై 11

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరైనారు 14-07-2025 తారీఖున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గానికి విచ్చేయుచున్న సందర్భంగా మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాక సమావేశం ఎస్ ఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మన నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మరియు రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ బి ఎన్ మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ ప్రెసిడెంట్ సుల్తాన్ నరేష్ ఉపేందర్ రావు బరపటి ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి మార్కెట్ యార్డ్ నందు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన




నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవ రెడ్డి గారు ఏర్పాటు చేసిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆయిల్ ఫామ్ మొక్కలను గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నాటారు.

# నేడు ఆఖరి తేది

నాంపల్లి నీలగిరి వార్త జూలై 10:



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు పొందేందుకు ఈనెల 11 చివర గడువు అని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ప్రవేశాలను పొందాలని ఆయన సూచించారు. ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉంటుందని, అన్ని రకాల పోటీ పరీక్షలు, ఉద్యోగాలకు ఈ సర్టిఫికెట్ చెల్లుబాటవుతుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కళాశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ 9160389007 ను సంప్రదించాలని సూచించారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుంది సీఎం సహాయనిధి





గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి ,జూలై 10::

ఆపదలో ఉన్న వారిని సీఎం సహాయనిది ఆదుకుంటుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం అన్నారు. గట్టుప్పల్ మండలంలోని గట్టుపల్, తెరటుపల్లి, అంతంపేట గ్రామాలకు చెందిన సీఎం సహాయ నిది బాధితులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 4, లక్షల , 43వేలు మంజూరైన చెక్కులను బాధితులకు గురువారం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సామల యాదయ్య, మోదుగు బాల్రెడ్డి, నామని బుచ్చయ్య, భీమగాని మల్లేష్, పగిల్ల శంకరయ్య, అబ్బాస్, గిరి శంకర్, బెదరకోట శ్రీనివాస్, ఓర్సు నరసింహ, లక్ష్మయ్య, అంజి, వెంకటేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ బిఆర్ఎస్ నాయకులు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన నాయకులు నేరెళ్ల పందు తండ్రి నేరెళ్ల పురుషోత్తమ చారి ఇటీవల మృతిచెందగా అలాగే పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గుమ్మడి శ్రీనివాస్ తల్లి గుమ్మడి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు మాజీ కౌన్సిలర్ లు నరాల శేఖర్ గోలి మహేష్ నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు జోగిని శంకర్ ముద్రకోల వెంకన్న నాయకులు నరాల దేవేందర్ కృపాల్ దేవరాజు సుంకపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## 5 రూపాయలకే కడుపు నిండా భోజనం

**త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ క్యాంటిన్లు**

**ఇందిరమ్మ క్యాంటిన్లు ఏర్పాటు చేయనన్న జీహెచ్ఎమ్ సీ**



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదలు, సామాన్యులకు ఆహారం అందించేందుకు జీహెచ్ఎమ్ సీ ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తోంది. ఇందు కోసం కొత్త కంటైనర్లు ఏర్పాటు చేస్తోంది. 139 ప్రాంతాల్లో రూ.11.43 కోట్లతో కంటనైనర్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి. క్యాంటీన్లలో లంచ్‌తో పాటు త్వరలో5కే అల్పాహారం అందించనుంది. ఒక్కో టిఫిన్ తయారీకి రూ. 19 ఖర్చవుతుందని అంచనా వేయగా, లబ్ధిదారుడి నుంచి రూ. 5 వసూలు చేసి,మిగిలిన రూ.14ను జీహెచ్ఎమ్ సీ సబ్సిడీగా భరించనుంది.

## భాగ్యనగర్,మునగనూర్ భగవత్, బంధువుల అధ్వర్యంలో పాదపూజ

**శ్రీ పరమహంస పరివ్రాజకా చార్య త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ**

**జీయర్ స్వామివారి ఆశీస్సులు**

**అధికసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు పొందిన భక్తులు**

**పీవీ నరసింహరావు,శ్రీమతి ప్రతిభ నిర్వహణలో ఘనంగా ఏర్పాట్లు**



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆషాడ శుద్ధ పౌర్ణమి గురువారం నేడు గురుపౌర్ణమి సందర్భంగా ఆచార్యులు శ్రీ పరమహంస పరివ్రాజకులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారికి మునగనూర్‌లో శ్రీ పద్మావతి,గోదాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయ ప్రాంగణంలో రాత్రి గంటలు 7-00 లకు పాదపూజ కార్యక్రమం జరిగింది . భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ జీయర్ స్వామి వారి మంగాళశాసనములు పొందారు. పాదపూజా కార్యక్రమానికి ముందు గంటలకు శ్రీమాన్ రాజగోపాలా చార్య స్వామి వారి ప్రవచనం జరిగింది. పాదపూజ అనంతరం తీర్థప్రాసద గోష్టి నిర్వహించబడింది.

## డ్రైన్‌ల నిర్మాణం తరువాత రోడ్లు వేయాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**53 వ డివిజన్ లో క్షేత్ర స్థాయి లోచేపట్టనున్న అభివృద్ధి పనుల పరిశీలన.**

**భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం పరిశీలన.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డ్రైన్ ల నిర్మాణం తరువాత రోడ్లు వేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గురువారం నగర పరిధి లోని 53 వ డివిజన్ సరస్వతి నగర్ సమ్మయ్య నగర్ ప్రాంతాల్లో కమిషనర్ సైట్ ఇన్స్పెక్షన్ చేసి ఈ ప్రాంతం లో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వివిధ పనులు చేపట్టుకు ప్రపోజల్స్ వచ్చినపుడు గూగుల్ మ్యాప్ ద్వారా ముందస్తుగా ఒక స్పష్టత ఏర్పరచుకోవాలని డ్రైన్ లు నీటి సరఫరా సంబంధిత పనులు పూర్తి చేసిన తర్వాతే సి సి రోడ్లు నిర్మించాలని అన్నారు.భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం పరిశీలన.శంభుని పేట రెడ్డి పురం విద్యుత్ నగర్ గోపాల్ పూర్ చింతగట్టు బ్రిడ్జి ప్రాంతం లో భవన నిర్మాణ అనుమతుల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్న నేపధ్యం లో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి నమోదు చేసిన కొలతలను పరిశీలించి కొలిచి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని నిర్ధారణ జరిపి నమోదు చేసిన కొలతలు వాస్తవం గా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసిపి రజిత ఏర్షాద్ ఈ ఈ రవికుమార్ డి ఈ రాజ్ కుమార్ ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సేవా దళ్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



వరంగల్ సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరంగల్ ఎల్లంబజార్లోని సాయి సేవాదళ్ మందిరంలో గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో 24 గంటలు ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి అఖండ ఏకనామ మహా యజ్ఞంతో పాటు సాయి నాధుడికి వివిధ రకాల ఫలాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ఈ పర్వ దినాన్ని పురస్కరించుకొని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. సాయంత్రం పల్లకి సేవను నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో సాయి సేవాదళ్ అధ్యక్షులు ఆరుట్ల శ్రీనివాస్, ఇరుకుల నాగేశ్వరరావు, పబ్బా కిషోర్, ఉమా మహేశ్వర గురుస్వామి తోపాటు సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

# గిరిజన కుటుంబాన్ని గ్రామం నుంచి వెలేశారు!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత పూసపెల్లి**

**గ్రామంలో ఘరన**

**భూవివాదం కారణంగా ఐదు గిరిజన**

**కుటుంబాల్ని కుల బహిష్కరణ**

**సామాజికబహిష్కరణ మానసిక హింసకు గురి**

**చేస్తున్న దుస్థితి**

**పోలీసులకు ఫిర్యాదు చేసి న్యాయం**

**కోరుతున్న బాధితులు**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

పాత పూసపెల్లి గ్రామంలో భూ వివాదం కారణంగా ఐదు గిరిజన కుటుంబాలను కులం నుండి బహిష్కరించారు. గ్రామ పెద్దల నిర్ణయం తర్వాత వీరిని సామాజికంగా బహిష్కరించి, మానసిక హింసకు గురిచేస్తున్నారు. శుభకార్యాలకు పిలవడం లేదు, సహాయం చేసేవారిని బెదిరిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు న్యాయం కోరుతున్నారు

ప్రపంచం అన్ని రంగాల్లో పరుగులు తీస్తున్న ఈ ఆధునిక కాలంలోనూ అనాగరికం రాజ్యమేలుతోంది అనడానికి ఈ




ఘటన నిదర్శనం. భూ పంచాయితీలో తమ మాట వినలేదం టూ గిరిజన కుటుంబాలను వెలి వేశారు. మానవీయత లోపించిన కొందరు మనుషులని దూరంగా ఉంచుతున్నారు. తమ కులం నుండి బహిష్కరించి వారిని మానసికంగా వేధిం పులకు గురి చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం పాత పూస పెల్లి గ్రామంలో కుల బహిష్కరణ చర్చని యాంశంగా మారింది. ఓ భూ వివాదంలో గ్రామ పెద్దలు చెప్పినట్టు వినలేదని తమను కులం నుండి బహిష్కరించారని బాధిత ఐదు కుటుంబాలు ఆరోపిస్తున్నాయి.

పాత పూసపెల్లి గ్రామంలో ముడిగే వంశస్తులైన గిరిజనులు రాములు, సీత, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ అనే ఐదు కుటుంబాలకు మొత్తం 35 ఎకరాల భూమి ఉంది. 8 ఎకరాల భూమి తమకు రావాలి అంటూ కుంజ నరేష్, వినోద్, కుంజ భారతి తమపై గొడవకు దిగి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ముడిగే వంశస్థులైన ఐదు కుటుంబాల వ్యక్తులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి విషయంలో పెద్ద మనుషులు జోక్యం చేసుకొని తమకు అన్యాయమైన తీర్పు ఇవ్వటంతో తాము ఒప్పుకోలేదని దాంతో కోపోద్రిక్తులైన పెద్ద మనుషులు తమను గ్రామం నుండి కుల బహిష్కరణ చేశారని బాధితులు ముడిగే రాములు, సత్యనారాయణ, ఐదుగురు వ్యక్తులు ఆరోపిస్తున్నారు. ఈ భూమిని మా తాత తండ్రుల నుండి సేద్యం చేస్తున్నామని తెలిపారు.

కుల బహిష్కరణ పేరుతో గ్రామంలో శుభకార్యములకు తమని పిలవడం లేదన్నారు. ఎవరిని తమకు సహాయ సహకారాలు అందించకుండా గ్రామ పెద్దలు నిర్ణయించారని ఆరోపించారు. ఎవరైనా తమకు సహాయం అందిస్తే వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. గ్రామంలో ఏ పనికి పిలవడం లేదని, ఆఖరికి తమ కుటుంబం లో ఓ మహిళ మృతి చెందితే కడసారి చూపుకు కూడా ఎవరూ రాలేదని దహన సంస్కారాలకు వేరే గ్రామం నుంచి కొందరు వస్తే వారిపైన ఆగ్రహం వ్యక్తం చేశారని బాధితులు వాపోతున్నారు. ఈ విధంగా ప్రతి విషయంలోనూ ఇబ్బంది పెడుతూ మానసిక క్షోభ కు గురి చేస్తున్నారు. పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## అక్రమ వడ్డీఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా..

**10 మందిపై కేసులు నమోదు సుమారుగా**

**60,00,000/- రూపాయల విలువ గల వివిధ**

**డాక్యుమెంట్లు స్వాధీనం.**

**తాకట్టు పెట్టుకున్న పలు వాహనాలు స్వాధీనం.**

**సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే**

**చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు.. ఎస్పీ**

**మహేష్ బి.గీతే**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై గురువారం ఉ దయం పోలీసులు 20 టీమ్ లగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా అక్రమ వడ్డీ వ్యాపారం ఫైనాన్స్ నిర్వహిస్తున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని సుమారుగా 60,00,000/- రూపాయల విలువ గల వివిధ డాక్యుమెంట్లతో పాటుగా తాకట్టు పెట్టుకున్న పలు వాహనాలు 04 ద్విచక్ర వాహనాలు ఒక ఆటో స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు, అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి



ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని, అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అప్పు తీసుకోవడం ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్బిఐ నియమ నిబంధనలు తెలంగాణా మనిలెండింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్ట బద్దంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు తీసుకోవచ్చు కాని చట్ట విరుద్ధంగా అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

కేసులు అయిన వారి వివరాలు...

1.నల్ల ప్రదీప్ గాంధీ నగర్ సిరిసిల్ల
2.దుస శ్రీనివాస్ నెహ్రూనగర్,సిరిసిల్ల
3.దుబాల మొండయ్య నెహ్రూనగర్
4.ఉషాకోయిల మనోహర్ నెహ్రూనగర్
5.ఏనగందుల శ్రీహరి శివనగర్
6.వోడ్నాల ఆంజనేయులు మున్నూరుకాపు నియర్ ఎల్లారెడ్డిపేట.
7.మడిశెట్టి పురుషోత్తం రామచంద్రంమీరా బోయినపల్లి,
8.గొర్ల రాములు, నర్సయ్య, యాదవ్ తాళ్లపల్లి ఇల్లంతకుంట.
9.బొందుగుల జగదీశ్వర్ మల్లారెడ్డిపేట గంభీరావుపేట
10.దండవేణి అశోక్ గంభీరావుపేట.

## మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

**చేపల పెంపకంలో మత్స్యకారులు అధునాతన**

**సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా చంద్రంపేటలోని రైతు వేదికలో నేషనల్ అగ్రో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన సొసైటీ సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు అనం తరం చేపల స్టాల్స్‌ను సందర్శించారు వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మత్స్య సంపద పెంపొందించడానికి తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు మొన్నటి రోజు మంత్రి శ్రీహరి కరీంనగర్ వచ్చినపుడు వారి తో చేపల పెంపకం మత్స్యకారుల గురించి మాట్లాడం జరి గిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని చెరువుల్లోకి సకాలంలో చేప పిల్లలు పంపిణీ చేస్తుందనీ తెలిపారు.. బలహీన వర్గాల ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అం దజేస్తుందని అన్నారు.గతంలో మిడ్ మానేరులో చేపలను వదలడం జరిగిందని, మన ప్రాంతంలో మల్కపేట్ రిజర్వా యర్ కుడా అందుబాటులోకి వచ్చిందని వాటిలో కూడ చేపల పెంపకం ఏర్పాట్లు విధానం పరిశీలించాలన్నారు. గతంలో తెగిపోయిన చెరువులు మరమ్మత్తులు పూర్తి చేశా మని అన్నారు ఇంకా ఎక్కడ చెరువులు మరమ్మత్తులు ఉంటే చేపడతానని తెలి పారు. ఎమ్మెల్యేగా గెలిచిన 3 నెలల్లోనే కథాలపూర్ మం డలంలోని తెగిపోయిన చెరువులను మర మ్మత్తులు చేసినట్లు తెలిపారు.మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చెసి ఎల్లారెడ్డిపేట వరకు రైతులకు సాగు



నీరు అందించమని తెలిపారు. గతంలో మిడ్ మానేరు డ్యాంలో కేజీ కల్చర్ విధానంలో చేపల పెంపకం కోసం ముంపు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించమని కేజీ కల్చర్ చేపల పెంపకం చేపట్టడం కోసం ముందుకు రావా లన్నారు చేపల పెంపకంలో అధునాతన సాంకేతిను అం దిపుచ్చు కోవాలన్నారు కేజీ కల్చర్ విధానంలో చేపల పెం పకానికి ముందుకు వస్తె రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు అం దజేస్తామని తెలిపారు దేశంలో మత్స్య సంపద పెరగాలని చేపలు ఆరోగ్యానికి మంచిదనీ ప్రభుత్వం మత్స్యకారులకు అనేక రకాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తుందని తెలిపారు గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయ కుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు సిలిండర్10 లక్షల అరోగ్య శ్రీ,పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం డిపివో అఫ్జల్ బేగం మల్లికార్జున్ పి కిషోర్ నేషనల్ అగ్రో ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సునీల్ కుమార్ అడ్వైజర్ విద్యాసాగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పించుకుని తిరుగుతున్న నిందితుని అరెస్టు చేసిన పోలీసులు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

గురువారం మిల్స్ కాలనీ పోలీస్ వారు పలు కేసులలో నేరస్తుడిగా ఉండి, తప్పించుకుని తిరుగుతున్న రౌడీ షీటర్ ఆడెపు అనిల్ ఏ గుమ్మా %=/శీ% కరీమాబాద్ ని అరెస్ట్ చేసి జైలుకి పంపించటం జరిగినది. ఇతను హత్య , హత్య ప్రయత్నం, దారి దోపిడీ ( రాబరీ ) వంటి తీవ్రమైన నేరాలతో పాటు, పలు దాడి కేసులు బెదిరింపుల కేసులలో నిందితుడు. వరంగల్ తో పాటు హైదరాబద్ లో కూడా అతను పలు నేరాలు చేసాడు. ఇతని మీద త్వరలోనే పీడీ చట్టం కూడా మోపటానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్ అందరు సత్ప్రవర్తన తో ఉండాలని, వారి మీద అనుక్షణం నిఘా ఉంచట0 జరిగినదని, ఏ చిన్న నేరం చేసిన జైలుకి పంపి పీడీ చట్టం ప్రయోగిస్తామని ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ తెలిపారు. అలాగే ప్రజలు తమ దృష్టి కి వచ్చే అసాంఘిక కార్యకపాల గురించి వెంటనే



పోలిసులకు తెలియజేయాలని, రౌడీ షీటర్స్ గురించి భయపడవలసిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.

## భగవంతరావునగర్ ప్రజలకు అవగాహనా కార్యక్రమం



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ ఏఎస్ఐ విపివో సోనా

అపరిచిత వ్యక్తులు కానీ ఏ సమస్య ఐనా పోలీస్ లను సంప్రదించండి

వేములవాడ పట్టణం 26 వార్డ్ విపివో సోనా వార్డ్ ప్రజలు మరి యు మహిళలకు ప్రతేకమైన అవగాహనా కల్పించారు సోనా మాట్లాడుతూ మీ వార్డులో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించి నచో వెంటనే పోలీసులకు తెలియజేయండి మరియు ఇంట్లో ఆడవారికి ఏమైనా సమస్యలు ఉంటే ఎవరైనా ఇబ్బంది పెట్టినచో బెదిరించినచో వెంటనే పోలీసులకు 100కు డయల్ చేయమని తెలిపారు రాత్రి వేళలో మన ఇంటి ముందు గాని రోడ్డు వైపుల గాని ఎలాంటి అపరితమైన వ్యక్తులు గాని ఏదైనా గొడవలు పెట్టే వ్యక్తులు గాని సూచనచో వెంటనే తెలియజేయాలని తెలిపారు ఇచ్చట మహిళా హెూంగార్డు పద్మ పోలీసులు మహిళలు ప్రజలు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన వితరణ కార్యక్రమం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

గురువారం గురుపౌర్ణమి సందర్భంగా పోచమ్మ మైదానంలో గల సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో రిటైర్డ్ డిఈ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్, 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్, కరాటే ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, ఆడెపు సతీష్, మామిడి రమేష్,బస్వరాజు రమేష్ జన్ను శ్యామ్, క్యాతం వేణు,శివా తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయంలో వైభవంగా శాకాంబరి వేడుకలు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

గురువారం 42వ డివిజన్ రంగశాయిపేట మహంకాళి దేవాలయం లో అమ్మవారికి శాఖంబరీ ఉత్సవ కార్యక్రమం స్థానిక మహిళలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రతి సంవత్సర%శీ% ఆషాడ మాసంలో శాఖంబరీ మహిళలు ఎంతో ఉత్సవ ముతో అమ్మవారు ఆశీస్సులు మన అందరి కుటుంబలను శుకశాంతులతో సంతోషాన్ని నింపాలని అమ్మ వారిని కోరుకుంటూ మహిళలు మొక్కలు చెల్లించు కున్నారు.

